క్లుప్తంగా

బాజిరెడ్డిని కలిసిన మంగళ్‌దాస్ మహరాజ్



నిజామాబాద్ రూరల్: ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్ సంగమంలో వచ్చే ఏడాది జనవరి 13న మహాకుంభ మేళా ప్రారంభమవుతుందని బాబారామ్ ప్రియదాస్ జీ మహరాజ్ సేవా సంస్థాన్, శ్రీ రామానందచార్య ఆశ్రమ పీఠాధిపతి మంగళ్‌దాస్ మహరాజ్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన మంగళ్‌దాస్ మహరాజ్ పలు అంశాలపై చర్చించారు. కుంభ మేళాలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ఖల్సా(అన్నప్రసాద వితరణ) ఏర్పాటు చేయనున్నట్లు మహరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి తనవంతుగా ఆర్థికసాయంతోపాటు బియ్యం అందజేశారు. హిందువుల పవిత్రంగా భావించే కుంభ మేళాకు తనవంతు సహకారం ఉంటుందని బాజిరెడ్డి పేర్కొన్నారు.

బేస్‌బాల్ మహిళా జట్టుకు స్వాగతం



డిచ్‌పల్లి: హైదరాబాద్‌లో ఈనెల 18 నుండి 21 వరకు నిర్వహించిన రాష్ట్ర బేస్‌బాల్ సీఎం కప్ పోటీల్లో నిజామాబాద్ మహిళా జట్టు ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టుపై గెలుపొందింది. నిజామాబాద్ జట్టు సీఎంకప్–2024 చాంపియన్‌గా నిలిచిందని డీవైఎస్‌వో ముత్తెన్న, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లాకు వచ్చిన క్రీడాకారులకు, కోచ్ మేనేజర్లకు జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ సభ్యులు డిచ్‌పల్లి రైల్వేస్టేషన్లో ఘన స్వాగతం పలికారు. అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు వి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి హెచ్ఎం టి నళిని, జిల్లా సోషల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ రెడ్డి, పీఈటీ స్వప్న, సీనియర్ క్రీడాకారులు ఉన్నారు.

రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సభ్యులు



నిజామాబాద్‌నాగారం: త్రిపుర రాష్ట్ర నూతన సంవత్సర వేడుకలు రెడ్ క్రాస్, తెలంగాణ సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో శనివారం రాత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవివర్మ పాల్గొనగా రాష్ట్ర రెడ్‌క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, కార్యదర్శి శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు తోట రాజశేఖర్ కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. గవర్నర్ మాట్లాడుతూ.. మొదటి సారి ఇలాంటి ఉత్సవాలు రెడ్‌క్రాస్ తెలంగాణ ఆధ్వర్యంలో చేయడం అభినందనీయమని అన్నారు.

ఒలింపిక్ భవన స్థలాన్ని రక్షించాలి



నిజామాబాద్‌నాగారం: ముబారక్‌నగర్‌లో ఉన్న ఒలింపిక్ స్థలాన్ని కొందరు కబ్జా చేశారని దానిని రక్షించాలని కోరుతూ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు నిజామాబాద్‌రూరల్ పీఎస్‌లో వినతిపత్రం అందజేశారు. 800 గజాల స్థలంలో రూ. 20లక్షలు పెట్టి పిల్లర్లు నిర్మిస్తే కబ్జాదారులు కూల్చివేశారన్నారు. భూకబ్జాదారుల నుంచి కాపాడి న్యాయం చేయాలని విన్నవించారు. జిల్లా కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, నాయకులు రాజాగౌడ్, మనోజ్, ఉమేర్ పాల్గొన్నారు.

బాపూజీ వచనాలయంపై సీఎంకు ఫిర్యాదు

నిజామాబాద్‌సిటీ: జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయ పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డికి సభ్యుడు కోనేరు సాయికుమార్ ఫిర్యాదు చేశారు. ఈనెల 17న రాసిన లేఖకు సీఎంవో కార్యాలయం స్పందించింది. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి రిఫర్ చేసింది. వాస్తవాలు తెలుసుకోవాలని సీఎంవో కార్యాలయం సూచించింది. ఈ మేరకు సీఎంవో కార్యాలయం కోనేరు సాయికుమార్‌కు మెయిల్ పంపింది.

వైభవంగా ఆరట్టు మహోత్సవం



శోభాయాత్రలో అయ్యప్ప స్వామి, శివుడి విగ్రహాలు



శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, మేయర్ నీతూ కిరణ్

నిజామాబాద్ రూరల్: నగరంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆరట్టు ఉత్సవాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ దండు నీతూకిరణ్ పూజలు చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..అయ్యప్ప స్వామి దీక్ష తీసుకోవడం ఎంతో పుణ్యఫలమని అన్నారు. అయ్యప్పస్వాములు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి నగరంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. కంఠేశ్వర్ కమాన్, ఎన్టీఆర్ చౌరస్తా, కోర్టు చౌరస్తా, వీక్లీ బజార్, గోల్‌హనుమాన్, పెద్దబజార్, బొడ్డెమ్మ చెరువు వరకు కొనసాగింది. ప్రధాన వీధుల్లో మహిళలు మంగళ హారతులతో శోభాయాత్రకు ఘన స్వాగతం పలికారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో ఇందూరు మారుమోగింది. స్వామి వారి పాటలతో భక్తులు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తవత్సలం నాయుడు, సంజీవ్ స్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



నృత్యాలు చేస్తున్న స్వాములు



కృతజ్ఞత సభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

మోపాల్: పండితుల కలను నెరవేర్చిన ప్రభుత్వానికి ఈనెల 29న నగరంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే కృతజ్ఞత సభ పోస్టర్లను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పండిత పరిషత్ ప్రతినిధులు సన్మానించారు. పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు జమీలుల్లా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు, హిందీ, ఉర్దూ పండిత్‌ల సమస్యలను పరిష్కరించిందని తెలిపారు. అందుకుగాను ప్రభుత్వానికి కృతజ్ఞత సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి జిల్లాలోని తెలుగు, ఉర్దూ, హిందీ పదోన్నతులు పొందిన పండితులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రమణచారి, శాలిని, జంట్యాల ప్రసాద్, శివనాగమణి, కాసర్ల నరేశ్‌రావు, నగేశ్, చింతల శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్యోగుల సమ్మె



నిజామాబాద్ అర్బన్/ సుభాష్‌నగర్: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది. ఆదివారం ధర్నాచౌక్‌లో ఉద్యోగులు నిరసన చేపట్టారు. వీరికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారి మద్దతు తెలిపారు. విద్యాశాఖలో పాఠశాల స్థాయి నుంచి సమగ్ర శిక్షలో వివిధ హోదాల్లో కీలక భూమిక పోషిస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కొన్నిరోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. చాలీచాలని జీతాలతో జీవితం గడుపుతున్నారని, వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాయుడి రాజన్న, రాజేశ్వర్‌రెడ్డి, యాదల నరేశ్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీవీ రావు, కాకాలకు ఘన నివాళి



నివాళులు అర్పిస్తున్న నాయకులు



మాల సంఘం ఆధ్వర్యంలో..

నిజామాబాద్ నాగారం: నగరంలోని కంఠేశ్వర్‌లో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం, జిల్లా మాలమహానాడు నాయకుల ఆధ్వర్యంలో మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు, తెలంగాణ పోరాట యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆనంపల్లి ఎల్లయ్య, నింది వినయ, స్వామిదాస్, దేవిదాస్, దయానంద్, నాగరావు, దేవయ్య, రాములు, శంకరయ్య, అశోక్, లింబాద్రి, పవన్, రాకేశ్‌చంద్ర, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మాల సంఘాల ఆధ్వర్యంలో కాకా వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కేశపల్లి రవి, భీంరావ్ గైక్వాడ్, సిద్ధం రాజేందర్, సుమన్ కుమార్, కృపానందం, తాటి రాజు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఫొటో తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: జీజీహెచ్‌లోని రేడియాలజీ హబ్ ముఖద్వారం వద్ద ఉన్న గత ప్రభుత్వ మంత్రి హరీశ్‌రావు ఫొటోను ఆస్పత్రి అధికారులు స్పందించి తొలగించారు. 'సాక్షి' ఆదివారం ప్రచురితమైన వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు! అనే వార్త కథనానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ స్పందించి రేడియాలజీ హబ్ ముఖద్వారం వద్ద ఉన్న మాజీ మంత్రి కటౌట్ తొలగింపు చర్యలు చేపట్టారు.

జేసీఐ ఇందూర్ అధ్యక్షురాలిగా గౌతమి



గౌతమి

నిజామాబాద్ నాగారం: జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్(జేసీఐ) ఇందూర్ నూతన అధ్యక్షురాలిగా గౌతమి పెందోటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షురాలిగా గౌతమి, కార్యదర్శిగా జైపాల్‌ను క్లబ్ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గౌతమి మాట్లాడుతూ.. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని అన్నారు. త్వరలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో బంగారి వీరబ్రహ్మం, వెంకటరమణ గౌడ్, విజయానంద్, లావణ్య, చంద్రశేఖర్, యాదేశ్ గౌడ్, స్వరూప్ కుమార్, జ్యోత్స్న పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



నిజామాబాద్ నాగారం: లయన్ సహారా ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్–320 గవర్నర్ పంపాటి నగేశ్ నిర్దేశించిన స్పోర్ట్ అండ్ టాలెంట్‌డేను ఆదివారం నగరంలోని ఎస్సీ హాస్టల్‌లో నిర్వహించారు. బాలికలకు ఖోఖో, కబడ్డీ, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బి నరసింహరావు, ఉదయసూర్యభగవాన్, ధనుంజయరెడ్డి, కొండఅమర్‌నాథ్, పోశెట్టి, జ్యోతి, మణికుమార్, మూర్తి, గంగాధర్, సౌజన్య పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్ పెంచాలి



ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

నిజామాబాద్ అర్బన్: విద్యా రంగానికి బడ్జెట్‌ను పెంచాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం సంఘం ఆరవ మహాసభలు జరిగాయి. గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న పర్యటనను మరింత వేగవంతం చేయాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఓ రమేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లేశ్, శకుంతల, జిల్లా కోశాధికారిగా ఎం రాజారాం, జిల్లా కార్యదర్శిగా జనార్దన్, ఆడిట్ కన్వీనర్‌గా లక్ష్మణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సత్యానంద్, రమేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల హృదయ స్కూల్‌కు అవార్డు

నిజామాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని నిర్మల హృదయ స్కూల్‌కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు వచ్చింది. హైదరాబాద్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. ఈ వేడుకల్లో రాష్ట్రంలోని బెస్ట్ మైనార్టీ స్కూల్‌గా నిర్మల హృదయ స్కూల్ అవార్డు సాధించింది.

ఘనంగా శారదామాత జయంతి



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రామకృష్ణ విద్యానికేతన్‌లో శారదమాత జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూజలు నిర్వహించి కీర్తనలు పాడారు. రామకృష్ణ శిష్యులు ఎస్ఎస్‌చారి మాట్లాడుతూ.. శారద మాత జీవితం ప్రతి మహిళకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసాచార్య, మధుసూదనాచార్య, శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

నందిపేట్: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నందిపేట మండల కేంద్రంలోని రైతుభవనంలో ఉమ్మడి నందిపేట మండలాలకు చెందిన 96 మంది కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని లక్కంపల్లి సెజ్ భూముల్లో ఉపాధి కల్పించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో నందిపేట తహసీల్దార్ ఆనంద్‌కుమార్, డొంకేశ్వర్ తహసీల్దార్ నరేశ్, డిప్యూటీ తహసీల్దార్ వసంతరావు, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి రాజు, పార్టీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, ఆరుట్ల రమేశ్, గాండ్ల నర్సా గౌడ్, నాగసురేశ్, సురేందర్, పటేళ్ల రాజు, గంధం గంగాధర్, గోజూరు నరేందర్, అన్నారం సంజీవ్, కోయినూర్ అనిల్, నాగతారక్, హరీశ్‌గౌడ్, తొండకూర్ ముత్యం, గాదె రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: ఆలిండియా యూనివర్సిటీ కిక్‌బాక్సింగ్ టోర్నమెంట్‌కు జీజీ కళాశాల విద్యార్థులు యాసీర్ హైమద్, రాఘవేంద్ర ఎంపికయ్యారు. కళాశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి, పీడీ బాలమణి విద్యార్థులను అభినందించారు. ఈ నెల 24 నుంచి 26వరకు పంజాబ్‌లో నిర్వహించే టోర్నమెంట్‌లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	72,520		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	35	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బచ్చల మల్లి -10.20,4.20, 10.35 విడుదల పార్ట్-2(తెలుగు)-1.10 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	విడుదల పార్ట్-2(తెలుగు)-10.10,7.35 యుఐ(తెలుగు)-1.20,10.30 పుష్ప-2(తెలుగు)-4.00
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.35 పుష్ప-2(తెలుగు)-1.15 10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05,6.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.10, 1.00,7.55 పుష్ప-2 (హిందీ)-3.50 10.45
స్క్రీన్-3	విడుదల పార్ట్-2(తెలుగు)-10.00 బచ్చల మల్లి(తెలుగు)-1.35,7.30, 10.30 - యుఐ(తెలుగు)-4.35
స్క్రీన్-4	బచ్చల మల్లి(తెలుగు)-10.25 యుఐ(తెలుగు)-1.25, 7.55 విడుదల పార్ట్-2(తెలుగు)- 4.20,10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15
దేవి	బచ్చల మల్లి తెలుగు)
నటరాజ్	విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15,2.15 ముఫాసా(తెలుగు)- 6.15,9.15
విజయ్	పుష్ప-2 (తెలుగు)

నేటితో నిజాంషుగర్స్ లేఆఫ్‌కు తొమ్మిదేళ్లు పూర్తి



బోధన్: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్(ఎన్‌డీఎస్ఎల్) బోధన్, ముత్యంపేట(జగిత్యాల) ముంబోజిపల్లి(మెదక్) యూనిట్లను 2015డిసెంబర్23న ఫ్యాక్టరీ యాజమాన్యం లేఆఫ్ ప్రకటించి మూసివేసింది. సోమవారం ఫ్యాక్టరీ లేఆఫ్‌కు తొమ్మిదేళ్లు పూర్తయ్యాయి. ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చెరుకు రైతులు, కార్మికులు, రాజకీయ పక్షాలు, నిజాం షుగర్స్ రక్షణ కమిటీ సుదీర్ఘకాలంగా అనేక రూపాల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. లేఆఫ్ నాటి తదనంతరం ఫ్యాక్టరీ భవితపై కీలకమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపించి పూర్వవైభవం తెస్తామని హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు. లేఆఫ్ కాలం నాటి నుంచి నెలసరి బకాయి వేతనాల కోసం కార్మికులు ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు.

ఫ్యాక్టరీ పునరుద్ధరణకు..

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూతపడిన ఫ్యాక్టరీల పునరుద్ధరణకు కసరత్తు చేస్తోంది. ఫ్యాక్టరీ యాజమాన్యానికి సంబంధించిన బ్యాంక్ బకాయిలు రూ.190 కోట్లు విడతల వారిగా చెల్లించింది. షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు చర్యలకు చేపడుతోంది. ప్రభుత్వం కమిటీని నియమించింది. కమిటీలోని సభ్యులు మూడు ఫ్యాక్టరీల పరిధిలోని చెరుకు రైతులతో సమావేశాలు నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ రైతులను చెరుకు సాగుకు ముందుకు రావాలని, ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని స్పష్టత ఇస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు షుగర్ ఫ్యాక్టరీకి మంచి రోజులు రాబోతున్నాయనే ఆశతో రైతులు, కార్మికులు ఎదురు చూస్తున్నారు.

విధుల్లో చేరిన వేల్పూర్ ఎస్సై

వేల్పూర్: మండల నూతన ఎస్సైగా నియమితులైన సంజీవ్ ఆదివారం విధుల్లో చేరా రు. ఇది వరకు పనిచేసిన ఎస్సై నాగ్‌నాథ్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ అయిన విష యం విదితమే. దీంతో నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న సంజీవ్‌ను వేల్పూర్ ఎస్సైగా ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ నియమించారు.

ఆర్ఎంపీపె దాడులను ఆపాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్ఎంపీ, పీఎంపీలపై టీఎస్ఎంసీ నిర్వహిస్తున్న దాడులను ఆపాలని కోరుతూ అసోసియేషన్ మండల కార్యవర్గ సభ్యులు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర సలహాదారుడు షబ్బీర్ అలీలకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులను కలిసి వినతిపత్రం అందించారు. సభ్యులు సాయిలు, శ్రీనివాస్, రంజిత్, నరేందర్ గౌడ్, పవన్ తదితరులు ఉన్నారు.

